# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 47, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 14- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లో హింసాత్మక నిరసనలతో పాక్షిక కర్ఫ్యూ

రాత్రి 8 నుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన మిగతా 2లో

## దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

వాషింగ్టన్‌లో సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేయొద్దని ట్రంప్ సూచన

ఆందోళనకారులపై "చాలా తీవ్రమైన బలప్రయోగం" ఉంటుందని హెచ్చరిక



అమెరికా సైన్యం 250వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శనివారం వాషింగ్టన్‌లో నిర్వహించ తలపెట్టిన సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపేవారిపై మిగతా 2లో

## 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

ఈయూ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న మెక్రాన్

యువతలో హింసా ప్రవృత్తి పెరుగుదలపై ఫ్రాన్స్ ఆందోళన



చిన్నారులు, యువతపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మిగతా 2లో

## 'డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు'



- కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలకు సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు.

తాడేపల్లి: కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని మిగతా 2లో

## విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

పొదిలిలో మహిళలు, పోలీసులపై జరిగిన దాడిపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

సాక్షి టీవీలో అమరావతి రైతులపై కథనాల వివాదం నేపథ్యంలో నిరసనలు

నిరసనకారులపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలన్న సీఎం

విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

పొదిలి లో మహిళలు, పోలీసులపై దాడి చేసిన

**వారిపై చర్యలు తీసుకోండి**

**జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ రాళ్ల దాడి..**

**కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన**

**ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి**

**రైతుల పరామర్శ పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తారా?**

వాళ్లపై చర్యలు తీసుకోవాలని డీజీపీని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పొదిలి ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పర్యటనకు శాంతి భద్రతల సమస్యల సృష్టిస్తారా అంటూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఆయన ధ్వజమెత్తారు. మిగతా 2లో



## అమరావతిని స్మశానంగా మార్చాలని చూశారు



- గత ప్రభుత్వం అమరావతిని స్మశానం అని చెబుతూ దానిని నిర్వీర్యం చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు.
- అమరావతిని పూర్తిగా స్మశానంగా మార్చే ప్రయత్నం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.
- కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

గత ప్రభుత్వం అమరావతిని స్మశానం అని చెబుతూ దానిని నిర్వీర్యం చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు. అమరావతిని పూర్తిగా స్మశానంగా మార్చే మిగతా 2లో

## అబద్ధాలతో దేశ యువతను ప్రధాని మోసం చేశారు

**11 ఏళ్లలో 33 తప్పులు చేశారు**

కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా.. యోగి రాజీనామా చేశారా..?

కాంగ్రెస్ పార్టీని చీల్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది: ఖర్గే సంచలన ఆరోపణలు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే తీవ్ర విమర్శలు

మోదీ 11 ఏళ్ల పాలనలో 33 తప్పులు చేశారు

ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీపై మిగతా 2లో

## బాబు ఏడాది పాలన అంతా త్రీడీ గ్రాఫిక్స్



బీజేపీకి జగన్ దత్త పుత్రుడు: వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.

బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు.

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

## చంద్రబాబు బాధ్యతలు చేపట్టడం వారికి శాపంగా మారింది

**పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు**

రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు

తమ పాలనలో రైతు రాజ్యం నడిచిందని, రైతులకు స్వర్ణయుగమని వ్యాఖ్య

పొగాకు రైతులకు ధర తగ్గడం, కొనుగోళ్లు లేకపోవడంతో తీవ్ర నష్టమని ఆరోపణ

రైతులను వెంటనే ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకునే స్థితిలో లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం అన్నదాతలకు మిగతా 2లో

# పొన్నూరు కేంద్రంగా రేషన్ మాఫియా..

- గుట్టు చప్పుడు కాకుండా ఎల్లలు దాటుతున్న రేషన్..
- డీలర్లు, మాఫియా కుమ్మక్కు.
- నెలరోజుల కాకుండానే భారీ గా రేషన్ పట్టివేత..
- మామూళ్ల మత్తులో అధికారులు...
- ఎమ్మెల్యే మాటను కూడా ఖాతారు చేయని మాఫియా..
- దీని వెనుక ఎవరి హస్తం ఉంది?..
- నిగ్గు తేల్చాల్సిన అధికారులు.









పొన్నూరు జూన్ 12. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు అక్రమ రేషన్ అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు రేషన్ షాపుల ద్వారానే నాణ్యమైన సరుకులు అందించాలన్న లక్ష్యంతో రేషన్ సరఫరా చేస్తుంటే దానిని ఆసరాగా తీసుకున్న కొందరు డీలర్లు, రేషన్ మాఫియా కుమ్మక్కై ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరు కారుస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం పొన్నూరు పట్టణంలో భారీ ఎత్తున అక్రమ రేషన్ బియ్యం పట్టుబడింది. రేషన్ షాపుల ద్వారా బియ్యం కొనుగోలు చేసి ఓ గృహంలో డంపు చేసిన నేపథ్యంలో స్థానికుల సమాచారం మేరకు పొన్నూరు అర్బన్ సీఐ వీరా నాయక్ సిబ్బందితో వెళ్లి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం సుమారు 42 క్వింటాళ్లు ఉన్నట్లు గుర్తించారు. రేషన్ బియ్యాన్ని గృహంలో డంపు చేసింది ఎవరు?.. ఎక్కడి వారు అనే కోణంలో పూర్తి విచారణ చేపట్టారు. గత ప్రభుత్వంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరుకులు పేదవాడికి అందటం లేదని కూటమి ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో రేషన్ ద్వారా తరుపున అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే కొందరు పార్టీకి చెందిన వారు రేషన్ దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం. తమకు అడ్డు లేదని ..తమను ఆపే వారే లేరని.. పట్టణ ప్రాంతంలో డీలర్ల దగ్గర తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ఎక్కువ మొత్తానికి ఎల్లలు దాటిస్తున్న వైనం గత గురువారం బట్టబయలైంది. పొన్నూరు నియోజకవర్గంలోని పొన్నూరు ,చేబ్రోలు, పెదకాకాని గ్రామాలలో భారీ ఎత్తున రేషన్ బియ్యం ఎల్లలు దాటుతున్నాయని గతంలో పట్టుబడిన సందర్భాలు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గతంలో చేసిన రేషన్ మాఫియా వ్యక్తులే కాక కొత్తగా వ్యక్తులు పుట్టుకొచ్చి మాఫియా అవతారమెత్తి పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నాయి. గతం ప్రభుత్వంలో రేషన్ మాఫియాను పార్టీ నాయకులు దగ్గరుండి దోచుకున్నట్లు సంఘటనలు కోకొల్లలు బయటపడ్డాయి. అదే పందాలో కొందరు పార్టీ వ్యక్తులే ఈ మాఫియా తతాంగాన్ని నడిపిస్తున్నట్లు పట్టణంలో ప్రచారం జరుగుతుంది. ప్రధాన రహదారుల నుండి ఆటోల ద్వారా యదేచ్చగా రేషన్ బియ్యం రవాణా అవుతున్న సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుమని 15 రోజులు కాకుండానే భారీ ఎత్తున పొన్నూరు పట్టణంలో రేషన్ బియ్యం పట్టుబడటంపై అధికారుల తీరుతన్నెలు ,నిర్లక్ష్య వైఖరి ఇట్లే కనబడుతుంది. స్థానిక ఎమ్మెల్యే రేషన్ బియ్యం, మట్టి రవాణా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రతినిధి కొందరు అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం..

ఇప్పటికైనా పొన్నూరు నియోజకవర్గంలో రేషన్ మాఫియాను కట్టడి చేయాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉంది. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాన్ని అధికారులు ,పార్టీ కేడర్ అభాసుపాలు చేయటంతో ప్రభుత్వ ఉద్దేశం నీరుకారి పోతుంది.

# లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

వలసదారుల అరెస్టులకు వ్యతిరేకంగా చెలరేగిన హింసాత్మక నిరసనలు, దహనాలు, లూటీల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నుంచి పాక్షిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు మేయర్ కారెన్ బాస్ ప్రకటించారు. ఈ పరిణామం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లోని కొన్ని ప్రాంతాల్లో నిన్నటి నుంచి పాక్షిక కర్ఫ్యూ అమల్లోకి వచ్చిందని మేయర్ కారెన్ బాస్ తెలిపారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని, అవసరాన్ని బట్టి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని ఆమె వివరించారు. అయితే, కర్ఫ్యూ ప్రాంతాల్లో నివసించే వారికి, అక్కడ పనిచేసే ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.గతవారం లాస్ ఏంజెలెస్‌లో రోజువారీ కూలీలు, కార్మికులను ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. హోం డిపో పార్కింగ్ స్థలంలో, ఒక వస్త్ర తయారీ కంపెనీలో ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు 40 మందికి పైగా వలసదారులను అదుపులోకి తీసుకోవడంతో శుక్రవారం నుంచి ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఈ దాడులే ప్రస్తుత అశాంతికి మూలకారణమని మేయర్ బాస్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తోందని, దీని అదుపులోకి తీసుకురావడానికి లాస్ ఏంజెలెస్ పోలీస్ విభాగానికి అదనపు సహాయం అవసరమని మేయర్ కారెన్ బాస్ అంగీకరించారు.

## దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

“చాలా తీవ్రమైన బలప్రయోగం” ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దేశాన్ని ద్వేషించేవారే ఇలాంటి నిరసనలకు పాల్పడతారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలను ట్రంప్ నార్త్ కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్‌లో సైనిక దళాల 250వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా చేశారు. ఈ వేడుకలు శనివారం జరగనున్న నాటి కవాతుకు ముగుస్తాయి, అదే రోజు ట్రంప్ 79వ జన్మదినోత్సవం కూడా కావడం గమనార్హం. ఫోర్ట్ బ్రాగ్‌లో అమెరికా సైన్యం నిర్వహించిన క్షిపణి దాడి, హెలికాప్టర్ దాడి, ఒక భవనంపై జరిపిన దాడి ప్రదర్శనలను ట్రంప్ వీక్షించినట్లు సిఎన్ఎన్ వార్తా సంస్థ నివేదించింది.నార్త్ కరోలినాకు బయలుదేరే ముందు ఓవల్ ఆఫీస్ నుంచి ట్రంప్ మాట్లాడుతూ.. సైనిక కవాతు సందర్భంగా గుమికూడే నిరసనకారులను “చాలా పెద్ద బలంతో” ఎదుర్కొంటామని అన్నారు, శాంతియుత ప్రదర్శనలు, హింసాత్మక ఘర్షణల మధ్య ఎటువంటి తేడా చూపకుండా ఈ హెచ్చరిక చేశారని న్యూయార్క్ టైమ్స్ ఈ పరిణామంపై వ్యాఖ్యానించింది.

## 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

15 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా కట్టడి చేసేందుకు త్వరలోనే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వయంగా వెల్లడించారు. ఈ నిర్ణయం అమలైతే, ప్రపంచంలో ఇలాంటి కఠిన నిబంధనలు విధించిన రెండో దేశంగా ఫ్రాన్స్ నిలవనుంది.ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఒక పాఠశాలలో జరిగిన దారుణ ఘటన ఈ నిర్ణయానికి మరింత బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. తన బ్యాగును తనిఖీ చేస్తున్న పాఠశాల సిబ్బందిపై 14 ఏళ్ల విద్యార్థి కత్తితో దాడి చేసి ప్రాణాలు తీసిన ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే అధ్యక్షుడు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఒక ప్రముఖ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెక్రాన్ మాట్లాడుతూ, “15 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాల వినియోగాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఏదైనా ఉమ్మడి నిర్ణయం తీసుకుంటుందేమోనని కొన్ని నెలల పాటు వేచి చూస్తాం. ఒకవేళ ఈయూ నుంచి ఎలాంటి స్పందన రాకపోతే, ఫ్రాన్స్ ప్రభుత్వమే ఈ నిషేధాన్ని అమలు చేస్తుంది” అని స్పష్టం చేశారు.యువతలో హింసాత్మక ధోరణులు నానాటికీ పెరిగిపోతున్నాయని, డిజిటల్ వేదికలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా పిల్లలు అందుబాటులో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

## ‘డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు’

ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలకు సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కేయాలనే దుర్మార్గమైన పాలనలో భాగంగానే మహిళలను ముందు పెట్టి కుటిల రాజకీయానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఎక్కడికెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇది చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్వలేక మహిళలను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెగబడ్డారు. వారి దిగజారుడు రాజకీయాలకు మహిళలను పావులుగా వాడుకుంటున్నారు. మహిళల నిరసన పేరిట సాక్షి కార్యాలయాలను టార్గెట్ చేసుకుని గడిచిన మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలకు టీడీపీ కుట్ర చేసింది.మహిళలను ఆర్థికంగా ఆదుకోవడం, రక్షణ కల్పించడం వంటివి చేయకపోగా వారిని అడ్డం పెట్టుకుని కుట్ర రాజకీయాలు చేయడం దారుణం. ఏలూరులో సాక్షి కార్యాలయం మీద దాడికి టీడీపీ కుట్ర చేసింది. ముందుగా మహిళా కార్యకర్తలను పంపించి, వారి వెనుక టీడీపీ కార్యకర్తలను పంపించి దాడులు చేయించింది. తిరిగి ఆ నెపం వైయస్సార్‌సీపీ మీదకు నెట్టాలని చూస్తున్నారు.సాక్షి టీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడిన మాటలకు వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేయడం సిగ్గుచేటు. చంద్రబాబులా మహిళల గురించి ఏనాడైనా వైఎస్ జగన్ చులకనగా మాట్లాడటం జరిగిందా? కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని మహిళల పుట్టుకనే అవమానించేలా మాట్లాడిందే చంద్రబాబు. దానికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లూ మహిళలకు అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలతో అండగా నిలిస్తే, చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు మహిళలను వాడుకుంటున్నాడు. ఈ ప్రభుత్వంలో మహిళలకు కనీస రక్షణ కూడా లేదు. డైవర్షన్ పాలిటిక్స్‌తో ఎంతోకాలం ప్రభుత్వాన్ని నడపలేరు. ఇలాంటి కుట్రలు, వక్రీకరణలు ఎంతోకాలం సాగవని గుర్తుంచుకోవాలి. కూటమి మోసపు హామీలు నమ్మి మోసపోయామని ఇప్పటికే మహిళలు ఆందోళనగా ఉన్నారు. పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఏడాది కాలంలోనే రూ.1.58 లక్షల కోట్లు అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. మా ఐదేళ్ల పాలనలో చేసిన అప్పుల్లో 44 శాతం అప్పులు ఏడాదిలోనే చంద్రబాబు చేసేశాడు. మహిళలకు రక్షణ కల్పించలేని దుస్థితిలోకి కూటమి ప్రభుత్వం దిగజారిపోయింది. ఇప్పటికైనా చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

## అమరావతిని స్మశానంగా మార్చాలని చూశారు

ప్రయత్నం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా నిర్మాణం జరుగుతోందని చెప్పారు. దానికి అనుగుణంగా కేంద్రం కూడా నిధులు ఇచ్చి రాజధాని అభివృద్ధికి సహకరిస్తోందని అన్నారు.గతంలో కూడా కేంద్రం నిధులు ఇచ్చింది కానీ పట్టించుకోలేదని అన్నారు. జీవనాడి అయిన పోలవరాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పోలవరాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. గతంలో పోలవరంపై సమీక్షలు నిర్వహించిన దాఖలాలు కూడా లేవని అన్నారు. 2 లక్షల 10వేల కోట్లతో రాష్ట్రంలో మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని చెప్పారు. నేడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సమీక్షలు చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలోనే భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ పక్క భవనలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. అనంతరం 97 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అర్హులైన 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భీమారం మండల ప్రజల చిరకాల కోరిక నేడూ నెరవేరబోతుంది.గతంలో మండల కేంద్రంలో ఉన్న పలు నిర్మాణాలను కలసి గట్టుగా తొలగించి ప్రజల కోరిక మేర వారు సూచించిన ప్రదేశంలోనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలో కాకతీయ కెనాల్ పై 2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి నీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం రోజున ప్రారంభం చేశారు. సుదీర్ఘంగా వల్లంపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న నూతన బ్రిడ్జి అందుబాటులోకి రావడం సంతోషకరం అనీ అన్నారు. నూతన రోడ్లు అందుబాటులోకి రావడం ఒక గ్రామంలో నుండి మరొక గ్రామానికి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు.

## ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన దుస్థితి

‘ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయ్యింది? నువ్వు చెప్పిన మార్పు ఇదేనా రేవంత్ రెడ్డి? చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చినవు’ అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ‘ఎక్స్’లో విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్లు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రెటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చారని పేర్కొన్నారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సీఎం చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు. నెలనెలా నిధులు లేక గ్రామాలు మురికి కూపాలుగా మారాయని.. కొన్నిచోట్ల ట్రాక్టర్లను అధికారులు మూలకు పెట్టారని.. మరికొన్ని చోట్ల వారం, మూడు రోజులకు ఒకసారి నడుపుతున్నారని పేర్కొన్నారు.కాలిపోయిన వీధి దీపాలు మార్చడానికి నిధులు లేక గ్రామాలు చీకటిమయం అవుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక భారాన్ని మోయలేక పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు రెండు నెలల జీతాలు అందక నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నెలనెలా రూ.275 కోట్ల జీపీ నిధులు విడుదల చేశామని వెల్లడించారు. పాలన గాలికి వదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు మూడురోజులుగా ఢిల్లీలో తీష్ట వేశారని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర హోదా సాధించడం నుండి కాళేశ్వరం వంటి పరివర్తన కలిగించే ప్రాజెక్టును అందించి ప్రజల జీవితాలను మార్చారని, ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

కాగా మాజీ సీఎం జగన్ పొదిలి పర్యటన నేపథ్యంలో స్థానికంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంది. అమరావతి రైతులు, మహిళలను కించపర్చేలా సాక్షి టీవీలో డిబేట్ నిర్వహించిన విషయం తెలిసిందే. దీంతో రైతులు, మహిళలు, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సాక్షి చైర్ పర్సన్, జగన్ సతీమణి భారతీరెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే పొదిలి జగన్ పర్యటన నేపథ్యంలోనూ నిరసన వ్యక్తం చేశారు. పొదిలి మెయిర్ రోడ్డు సెంటర్‌లో జగన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో రెచ్చిపోయిన వైసీపీ కార్యకర్తలు.. రైతులు, మహిళలపై రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో పలువురు మహిళతో పాటు పోలీసులకు గాయాలయ్యాయి. దీంతో వైసీపీ నాయకులపై వ్యతిరేక వ్యక్తమవుతోంది. మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది. దీంతో ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. రైతుల పరామర్శ పేరుతో వెళ్లి ఈ అరాచకాలు ఏంటని ప్రశ్నించారు. రైతుల కోసం వెళ్లి జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు అని నిలదీశారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే, దాన్ని అలసత్వంగా భావిస్తున్నారా?, దుర్వినియోగం చేస్తారా? అని మండిపడ్డారు. నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ని ఆదేశించారు.ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్త ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను ఆయన ఆదేశించారు. రైతుల పరామర్శ పేరుతో పర్యటనకు వెళ్లి శాంతిభద్రతల సమస్యలను సృష్టించడం ఏమిటని జగన్‌పై ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం పొదిలిలో పర్యటించారు. ఈ సందర్భంగా, అమరావతి రైతులు, మహిళలను కించపరిచేలా సాక్షి టీవీలో చర్చా కార్యక్రమం ప్రసారం చేశారంటూ గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. సాక్షి చైర్‌పర్సన్, జగన్ సతీమణి భారతి రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పలువురు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే, జగన్ పొదిలి పర్యటన నేపథ్యంలోనూ కొందరు నిరసన తెలిపారు. పొదిలి మెయిన్ రోడ్డు సెంటర్‌లో జగన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారితీసింది. కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరసన తెలుపుతున్న రైతులు, మహిళలపై రాళ్లు రువ్వినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలో పలువురు మహిళలతో పాటు కొందరు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. దీంతో వైసీపీ నాయకుల తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపించింది.ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రైతుల పరామర్శ పేరుతో వెళ్లి ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని ప్రశ్నించారు. రైతుల కోసం వెళ్లినప్పుడు జిల్లా వ్యాప్తంగా జన సమీకరణ ఎందుకు చేశారని నిలదీశారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే, దాన్ని అలుసుగా తీసుకుని దుర్వినియోగం చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఉపేక్ష వద్దని స్పష్టం చేశారు.విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలో శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణాలు ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ అంశాలపై ఆయన ఎయిర్‌పోర్టు అధికారులకు దిశానిర్దేశం చేశారుటెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం వంటి అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు వంటి ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు.రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టుపై పని చేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని, దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తయితే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ అంటేఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుంది. 100 జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లర గాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం.. చివరకు శాఖలు కేటాయించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారుబీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరికాసేపట్లో కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు 100 జన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు.బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు అభివాదం చేశారు మాజీ సీఎం. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు.కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా ఈరోజు (బుధవారం) సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది.

# అబద్ధాలతో దేశ యువతను ప్రధాని మోసం చేశారు

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు.గత 11 ఏళ్లలో ప్రధాని మోడీ 33 తప్పులు చేశారని ఆరోపించారు. మోడీ కేవలం ఓట్ల రాజకీయాలకు మాత్రమే పాల్పడుతున్నారని, నిరంతరం అబద్దాలు చెబుతూ యువతను, పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రధానిని ఎన్నడూ చూడలేదని చెప్పారు. బుధవారం ఆయన కర్ణాటక లోని కలబురిగిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను మోడీ పూర్తిగా భ్రష్టు పట్టించారని ఫైర్ అయ్యారు. ఈడీ దాడులతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను బీజేపీ లక్ష్యంగా చేసుకుందన్నారు. అంతేగాక కాంగ్రెస్ లో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు.లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంచడంపై స్పందిస్తూ.. మోడీ ప్రతిపక్షాలకు చిన్న పదవి కూడా ఇవ్వడం లేదని, దీనిని బట్టి చూస్తే ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. బెంగళూరు తొక్కిసలాట ఘటనను బీజేపీ రాజకీయం చేస్తోందని, సీఎం సిద్ధరామయ్య రిజైన్ చేయాలని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కుంభమేళాలో తొక్కిసలాట జరిగిన తర్వాత ఉత్తరప్రదేశ్ సీఎం ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ఇందుకోసం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పదకొండేళ్ల పాలనలో దేశ యువతను తప్పుదోవ పట్టించారని, అనేక తప్పులు చేశారని దుయ్యబట్టారు.వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం ఆరోపణలకు సంబంధించి ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల ఇళ్లపై ఈడీ దాడులు చేయడంపై ఆయన కర్ణాటకలోని కల్బురిగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు. “కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకే మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. మా ఎంపీలపై ఆరోపణలు మోపి, దాడులు చేయిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి చీలిక రాదు, మేమంతా ఐక్యంగా ఉన్నాం” అని ఖర్గే స్పష్టం చేశారు.

11 ఏళ్ల పాలనలో 33 తప్పులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. “మోదీ పదకొండేళ్ల పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. లెక్కలేనన్ని అబద్ధాలు చెప్పి దేశ యువతను మోసం చేశారు. ఈ సుదీర్ఘ కాలంలో ఆయన ప్రభుత్వం ఏకంగా 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో ఇలా అబద్ధాలు చెప్పి, యువతను, పేదలను మోసగించి ఓట్లు దండుకునే ప్రధానమంత్రిని ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు మోదీ రూపంలో చూస్తున్నాను. ఆయనకు ప్రజల బాగోగుల గురించి ఏమాత్రం పట్టదు” అని ఖర్గే ఆరోపించారు.

ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ప్రధాని

లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఇప్పటికీ ఖాళీగా ఉంచడాన్ని కూడా ఖర్గే తప్పుబట్టారు. “గతంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని మేమే ప్రతిపాదన చేశాం. కానీ, మోదీ సర్కార్ మాత్రం ఆ సంప్రదాయాన్ని గాలికొదిలేసింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనుకాడుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీకి ఎన్నోసార్లు లేఖలు రాశాను. అయినా ఆయన ఏమాత్రం పట్టించుకోలేదు.

# చంద్రబాబు బాధ్యతలు చేపట్టడం వారికి శాపంగా మారింది

శాపంగా పరిణమించిందని ఆయన అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా పొదిలిలోని పొగాకు బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని జగన్ విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, కొండెపి ప్రాంతాల్లో ఇటీవలే ఇద్దరు రైతులు తనువు చాలించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సిన దయనీయ పరిస్థితుల్లో రైతులున్నారని ఆయన ఆరోపించారు.

మాది రైతు రాజ్యం, ఇది దళారీల రాజ్యం

తమ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిచిందని, అది రైతులకు స్వర్ణయుగమని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు భరోసా సాయం అందడం లేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలతో పాటు మరో ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ గత ఏడాది ఆ ఇరవై వేల రూపాయలను ఎగ్గొట్టారని ఆరోపించారు. “మోదీ తన వాటా ఇచ్చారు, చంద్రబాబు మాత్రం ఎగనామం పెట్టారు” అని ఆయన అన్నారు.తమ హయాంలో ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించామని, అదనంగా పది వేల రూపాయల వరకు అందించామని తెలిపారు. పారదర్శకంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేశామని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) రైతులకు వెన్నెముకగా నిలిచాయని వివరించారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, మార్కెట్‌లో పోటీ పెంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశామన్నారు. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా, రాష్ట్రం తరఫున అనేక పంటలకు కనీస మద్దతు ధర కల్పించామని, ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఐదెకరాల మిర్చి రైతులకు నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు.

కూటమి పాలనలో అంతా అధ్వానం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారని జగన్ ఆరోపించారు. దళారుల ప్రమేయం లేకుండా ఇప్పుడు పంటలు అమ్ముకునే పరిస్థితి లేదని, ఈ-క్రాప్ వ్యవస్థను నీరుగార్చారని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొగాకు రైతుల కష్టాలను ప్రస్తావిస్తూ, 2023-24లో కిలో పొగాకు 366 రూపాయలకు అమ్ముడుపోగా, ఇప్పుడు 240 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు.

# బాబు ఏడాది పాలన అంతా త్రీడీ గ్రాఫిక్స్

విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ మీద చంద్రబాబు, జగన్ ఈగ కూడా వాలనివ్వరన్నారు. బీజేపీని విమర్శించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ అని షర్మిల చెప్పారు.బీజేపీ అరాచకాలను ప్రశ్నించేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. బీజేపీ రాష్ట్రానికి మోసం చేస్తుంటే ప్రశ్నించే దమ్ము జగన్‌కి, చంద్రబాబుకి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విభజన సమస్యలు ఉన్నాయని చెప్పారు. విభజన హామీలు బీజేపీ అమలు చేయడం లేదని మండిపడ్డారు.ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో బాగుపడి ఉండేదన్నారు. హోదా పేరుతో ఇంతకాలం రాజకీయాలు చేశాయన్నారు. ప్రత్యేక హోదా కోసం ఎవరు కూడా నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ అని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాపేనా.. చంద్రబాబు సమాధానం చెప్పాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైందని ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం ఉందా లేదా అని ప్రశ్నించారు.వాగ్దానాలను నిలబెట్టుకునే ఉద్దేశ్యం ఉందా లేదా అని నిలదీశారు. కాలయాపన చేస్తూ మళ్లీ ఎన్నికల ముందు, చివరి ఏడాది వాగ్దానాలను అమలు చేసే ఆలోచన ఉందా చంద్రబాబు సమాధానం చెప్పాలని అన్నారు. ఏడాది పాటూ చంద్రబాబు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.సూపర్ సిక్స్‌లో భాగంగా చంద్రబాబు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల రూపాయలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. నలుగురు బిడ్డలు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్న చంద్రబాబు ఇంట్లో ఒక్కబిడ్డకు రూ.15వేలు కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగభృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగభృతి కూడా ఎగ్గొట్టారని విమర్శించారు.

## భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 13( జనం రిపోర్టర్) వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును శుక్రవారంజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు..!!అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు.ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయిప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 13 (జనం రిపోర్టర్) వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు



ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన గావించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనం అందరము అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు.శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు.వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీ లు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ను కలెక్టర్ అభినందించారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక లు పాల్గొన్నారు.

## హెూప్స్ ఫౌండేషన్ సేవకు మార్గదర్శి, మానవత్వానికి మారుపేరు




పొదిలి జనం రిపోర్టర్:సేవ చేయాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ, అది నిరంతరంగా, నిస్వార్థంగా చేయడం కేవలం కొద్దిమందికే సాధ్యం. అలాంటి అరుదైన సేవా సంస్థలలో హెూప్స్ ఫౌండేషన్ అగ్రగామిగా నిలుస్తోంది.హెూప్స్ ఫౌండేషన్ వారు ఎన్నో సంవత్సరాలుగా నిరుపేదలకు, దివ్యాంగులకు, ఆశ్రమాలలో నివసించే వృద్ధులకు, పిల్లలకు తన వంతు సేవ అందిస్తూ, నిజమైన మానవత్వాన్ని ఆచరణలో చూపిస్తున్నారు. వారి సేవలు ఒక్కరోజు, ఒక్క నెల కాదు నిత్యం, నిరంతరం, నిర్ఘంటంగా కొనసాగుతున్నవి.అదే తరహాలో, వారు ప్రతినెలా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్కు ఒక నెలకు సరిపడా అన్నధాన సరుకులు అందజేస్తూ ఆ సంస్థ ద్వారా ప్రతిరోజూ అనేక మంది నిరుపేదలకు, యాచకులకు మంచి భోజనం అందించేందుకు తోడ్పడుతున్నారు. ఈ నెల జూన్ 2025లో కూడా అదే తత్పరతతో, అవిచార సహృదయతతో, వారు ఒక నెలకు అవసరమైన అన్ని సరుకులను సమకూర్చి అందజేశారు.ఇది కేవలం ఒక సేవాకార్యం మాత్రమే కాదు ఇది మానవతా పరమార్థం. ఒక ఫౌండేషన్ మరొక ఫౌండేషన్కు అండగా నిలిచి, "మన వల్ల ఎవరైనా ఆకలితో నిద్రపోవద్దు" అన్న సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమే కాదు, అనుసరణీయంగా కూడా ఉంది.హెూప్స్ ఫౌండేషన్ సేవలు మా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. వారు చూపిస్తున్న దారిలో నడవాలని ప్రతి హృదయం ఆకాంక్షిస్తుంది. ఇవే నిజమైన భక్తి, ఇవే అసలైన పూజ, ఇవే మనిషిగా జీవించడానికి మార్గదర్శక చిహ్నాలు.

## హెూప్స్ ఫౌండేషన్ అమ్మ దీవెనకు అందిన మొదటి ఆశీర్వాదం




జూన్ 13 పొదిలిజనం రిపోర్టర్:ఒక కొత్త సంకల్పం, ఒక శుద్ధ హృదయంతో ప్రారంభమైన అమ్మ దీవెన ఫౌండేషన్ అనాథలు, వృద్ధులు, దివ్యాంగుల సేవకు అంకితమవుతుందని ప్రకటించిన మొదటి రోజునుంచే, ఆ ప్రయాణంలో తోడుగా నిలిచింది ఒక గొప్ప సేవా సంస్థ హెూప్స్ ఫౌండేషన్.సేవలో ముందుండే, సహకారంలో వెనుకబడని హెూప్స్ ఫౌండేషన్ వారు అమ్మ దీవెన ఫౌండేషన్ ప్రారంభమైన మొదటి నెల నుండే ప్రతి నెలా ఆత్మీయంగా సరుకులను అందిస్తూ, "మనవాడు ముందుకెళ్తే %-% మనమే సంతోషపడాలి" అన్న దృక్కోణంతో నిలిచారు. ప్రారంభం నుండే సహాయం చేస్తున్న హెూప్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రతినెల లాగానే ఈ నెల కూడా అనగా జూన్ 2025 తేదీన కూడా తన మానవత్వాన్ని చాటుకున్నారు అమ్మ దీవెన ఫౌండేషన్ ముందుకు నడవడానికి మరియు భోజనం కార్యక్రమం అందువడానికి ఒక నెలకి సరిపడా పూర్తి సరుకులను హెూప్స్ ఫౌండేషన్ అందజేయడం జరిగిందిఇది కేవలం సహాయం కాదు, ఒక కొత్త ఫౌండేషన్కు ధైర్యం, మద్దతు, ఒక ఆశ చూపే అద్భుతమైన మానవతా ఉదాహరణ. హెూప్స్ ఫౌండేషన్ వారు చూపిస్తున్న ఈ విశ్వాసం వల్లే అమ్మ దీవెన ఫౌండేషన్ వారు మొదటి రోజునుంచే ధైర్యంగా సేవా కార్యాచరణలో అడుగులు వేయగలిగారు.హెూప్స్ ఫౌండేషన్ ఇది ఒక పేరు కాదు,ఇది సేవకి నిలిచే నిలువెత్తు ఉదాహరణ.ఇది వడివడిగా మానవత్వాన్ని పంచే స్ఫూర్తి.ఇది కొత్తగా సేవ ప్రారంభించిన ప్రతి ఆశయం వెనుక నిలిచే సత్యమైన అండ.ఈ సమష్టి ప్రయత్నం వల్ల అనేకమంది ఆకలితో కుదేలవుతున్న నిరుపేదలు, వృద్ధులు ఈరోజు ఆకలి తీరిన కడుపుతో, ఆత్మ తృప్తితో నిద్రపోతున్నారు. ఇది కేవలం ఆహారం కాదు ఇది ప్రేమ, అక్కర, దయ, దైవత్వం కలిపిన ప్రసాదం.అమ్మ దీవెన ఫౌండేషన్ హృదయపూర్వకంగా హెూప్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తోంది. మొదటి అడుగు వేస్తున్న వారికి పక్కన నిలిచిన మీ చేతి పట్టుదలే, మాకు ఆశ, మాకు బలం.

## ఏ.డి. మొహమ్మద్. .. అయుబ్ మీద చర్యలు తీసుకోండి..షేక్. కాలేషా



పొదిలి జనం రిపోర్టర్:ఈరోజు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవి ప్రకాశ్ రెడ్డి గారిని కలిసిశ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రంలో (టి. సి. పి. సి.) గత కొన్ని సంవత్సరాలుగా ట్రై సైకిళ్ళ తయారీని నిలుపుదల చేయటంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార నివెంటనే నిధులను విడుదల చేసి ఇక్కడ విధులు నిర్వహించిన సిబ్బందిని మరలా ఇక్కడికి బదిలీ చేయులని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో గత 40 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాతో పాటు చుట్టుపక్కనున్న పలు జిల్లాలలోని అర్హులైన దివ్యాంగులకు ఇక్కడి నుండే ట్రై సైకిళ్లను తయారు చేసి పంపించేవారు. కానీ గత రెండు సంవత్సరాలకు పైగా ట్రై సైకిళ్లను తయారు చేయకుండా అధికారుల నిర్లక్ష్యంతో ఆపివేశారు. మా సంఘం తరఫున గత సంవత్సరం పై విషయాలను సంబంధిత శాఖ మంత్రివర్యులు మరియు ఉన్నతాధికారులకు తెలియపరచిన వెంటనే గత సంవత్సరం సుమారు 200 ట్రై సైకిళ్లను తయారు చేసి పంపిణీ చేయమని ప్రభుత్వం ఆదేశించిన నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గారి నిర్లక్ష్యం కారణంగా ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి టెండర్ పిలిచామని ఎవరూ రాలేదని జిల్లా మేనేజర్ అయూబ్ గారు చెబుతున్నారు. ఒక్కసారి టెండర్ పిలిచి ఎవ్వరూ రాలేదని చెప్పటం జిల్లా మేనేజర్ గారి నిర్లక్ష్య ధోరణిని తెలియపరుస్తుంది నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ గారు మరొకసారి టెండర్ ఆహ్వానించమని చెప్పినా పట్టించుకోకపోవడంతో నిధులు వెనక్కి వెళ్ళిపోయాయి. అసమర్థ అవినీతి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ అయూబ్ గారి వలన జిల్లాలో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమరి పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ఈ అధికారి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నాడు. ఇతని మీద విజిలెన్స్ విచారణ జరిపించేటట్లు చర్యలు తీసుకోవాలి అని జిల్లాలోని దివ్యాంగులు కోరుతున్నారు. నెల్లూరు జిల్లాలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ కొరత తీవ్రంగా వేధిస్తుంది కనుక వెనక్కి వెళ్లిన నిధులను మరల విడుదల చేసి ఇక్కడ విధులను నిర్వహించిన వారి డిప్యూటేషన్లను రద్దుచేసి మరలా వారు నెల్లూరు జిల్లాలోని ట్రై సైకిళ్ల తయారీ కర్మాగారంలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది..

## నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం. మున్సిపల్ కమిషనర్ కు వినతి. బుక్స్ లు, బ్యాగులు , యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి.పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డ




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి /చేవెళ్ల జనం రిపోర్టర్:చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ , లేకుండా సేట్టర్నో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ,ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తెలియజేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలి. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి:జూన్ 13జనం రిపోర్టర్:వికారాబాద్ జిల్లా కార్యాలయంలో హైదరాబాద్డిజిపి కార్యాలయం వారి ఆదేశాల మేరకు, ఆన్లైన్/ ఆఫ్ లైన్ పద్దతిలో రాష్ట్రం లోని పోలీసు శాఖ వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారి చే "భారతీయ న్యాయ సంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం" అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడిందిఈ రోజు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి టి సి)లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకువస్తాయని, కావున వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు గారు, పరిగి డిఎస్పి శ్రీనివాస్ , సిఐ లు,ఎస్ఐ లు , ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి.....



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 13. గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు.ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయిన గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ప్రజలలో ఉంటూ పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ, అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగా పోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో ప్రసవించిందని, ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ. మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ, మన కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో
## బుక్స్ పాఠ్యపుస్తకాలు ఇతర సామాగ్రి అమ్మడాన్ని అరికట్టాలి..

ఎంఈఓ కు విద్యార్థి యువజన సంఘాల నాయకుల వినతి



ఆత్మకూర్ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ జనం రిపోర్టర్:ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు టై బెల్టులు, షూ దుస్తులు అమ్మటాన్ని అరికట్టాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు విద్యాశాఖ అధికారులను కోరారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి రాఘవేంద్ర , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి టై, బెల్టు అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ విద్యా దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో టై. బెల్టు. షూస్. ఐడెంటి కార్డులను. పుస్తకాలను అమ్మడాని తక్షణమే నిర్మూలించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యాధికారులు పుస్తకాల అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల మండల విద్యాధికారులైన ముట్టడి చేస్తామని హెచ్చరించారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాధికారి బాలరాజ్ కు అందజేశారు.

## మాదిరెడ్డిపల్లి, అర్కతల గ్రామంలో

భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని వికారాబాద్ ఆర్డిఓ వాసు

చంద్ర నవాబు పేట్ మండలఅధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 13 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి, అర్కతల గ్రామలలో శుక్రవారంనిర్వహించినరెవెన్యూ సదస్సును వికారాబాద్ డివిజనల్ అధికారి వాసు చంద్ర సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు వికారాబాద్ ఆర్డిఓ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్.డివిజనల్ అధికారి వాసు చంద్ర తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే నవాబుపేట్ మండల రెవిన్యూ అధికారి తాసిల్దార్, బుచ్చయ్య,డిప్యూటీ తాసిల్దార్ శ్రీలతను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని మండల తాసిల్దార్ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ బుచ్చయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత రెవెన్యూ సిబ్బంది, ఆర్ ఐ రజిత, రాజు, రెవెన్యూ సిబ్బంది, పరమేష్, శ్రీశైలం, ఆసిఫ్, మహ్మద్ అలీ, సరోజ, మౌనిక, పంచాయతీ కార్యదర్శులు ఉమా, అశోక్, మాజీ సర్పంచులు గ్రామ రైతులు, అర్కతల మాజీ సర్పంచి వడ్డే రాములు, మధుసూదన్ రెడ్డి, మాదిరెడ్డిపల్లి మండల సీనియర్ నాయకుడు తలారి ప్రభాకర్, రాజు, బి శ్యామ్ గ్రామ ప్రజలు రైతులుపాల్గొన్నారు.



## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా
## శుక్రవారం "డ్రై డే ఫ్రై డే " కార్యక్రమం....



రామగుండం:జనం రిపోర్టర :రామగుండం:జూన్ 13. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నగర పాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం "డ్రై డే ఫ్రై డే " కార్యక్రమం అన్ని వార్డుల్లో నిర్వహించగా లక్ష్మీ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ద్వారా దోమల నిర్మూలన కొరకు , నీరు నిలిచిపోకుండా చూడడం , నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు . ప్రజలు కూడా దోమల లార్వ పెరగకుండా తమ ఇంటి పరిసరాలతో పాటు ఎయిర్ కూలర్లు , పాత టైర్లు , పూల కుండీలు , కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ సంధర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టడంతో పాటు ఎయిర్ కూలర్లు , డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ ప్రియ దర్శిని , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.




## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా
## శుక్రవారం "డ్రై డే ఫ్రై డే " కార్యక్రమం....



రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం:జూన్ 13. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నగర పాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం "డ్రై డే ఫ్రై డే " కార్యక్రమం అన్ని వార్డుల్లో నిర్వహించగా లక్ష్మీ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ద్వారా దోమల నిర్మూలన కొరకు , నీరు నిలిచిపోకుండా చూడడం , నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు . ప్రజలు కూడా దోమల లార్వ పెరగకుండా తమ ఇంటి పరిసరాలతో పాటు ఎయిర్ కూలర్లు , పాత టైర్లు , పూల కుండీలు , కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ సంధర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టడంతో పాటు ఎయిర్ కూలర్లు , డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ ప్రియ దర్శిని , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.


# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం....

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం: జూన్ 13.పార్టీలు రాజకీయాలకతీతంగా పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, లతో కలిసి పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పోలీసు స్టేషన్ కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చందపల్లి రాంపల్లి గ్రామంలో నిర్మించిన 466 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చందన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బహిరంగ



సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో సత్సంబంధాలు ఉంటూ సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు పెద్దపెల్లి ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సన్న బియ్యం లో పురుగులు ఉన్నాయని కొందరు రాజకీయాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు అటువంటివారిని ఇసడించు కుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చే చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించాలని, బ్యాలెన్స్ పనులు మౌలిక వస్తువుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేసి వాటిని పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం 1000 ఇండ్లు బఫర్ క్రింద అదనంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు.మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందుతుందంటే పెద్దపల్లి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా 7 కోట్ల రూపాయలతో త్రాగు నీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేసామని చెప్పారు.మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండియా గురుకులాల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 2023 ఎన్నికల కంటే ముందే 450 మంది లబ్ధిదారులను డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో కోసం నిర్ణయించామని, అక్కడ మౌలిక సదుపాయాలు లేని కారణంగా గత 18 నెలల కాలంగా లబ్ధిదారులు ఇండ్లలో వెళ్లలేకపోయారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డి.ఎం.ఎఫ్.టి, అమృత్ పథకాల కింద నిధులను వినియోగించుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. రామగుండం పట్టణంలో కూడా 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయని, అక్కడ మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయని మరో రెండు నెలల కాలంలో వాటిని పూర్తి చేసి మంత్రి సమయం తీసుకొని పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఓదెల, శ్రీరాంపూర్ మండలాలలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పన పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేసిన వెంటనే అందిస్తామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, 4.5 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు , డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేస్తున్నమని అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ లను నేడు ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 82 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 52 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు 34 పీలర్ల పని జరిగిందని, పెద్దపల్లి బస్ డిపో కల ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందని, రాబోయే సంక్రాంతి నాటికి బస్ డిపో పూర్తవుతుందని అన్నారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రులలో గణనీయంగా ప్రసవాలు జర్గుతున్నాయని, శిశువులకు ఉండే ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం డి.ఈ.ఐ.సి ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు చికిత్స అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగ్గా ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, నేడు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 4 పోలీస్ స్టేషన్ లను ఒకేసారి ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబట్టేందుకు మంత్రివర్యులు శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని , అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం చేయాలని, 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పిల్లర్ల దశలో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం....

సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకులకు అవమానం....వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపణ.....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 13. సింగరేణి సంస్థ సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవ ఆహ్వానంలో అధికారపార్టీ ఆధిపత్యం, సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకులకు అవమానం జరిగిందని, సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల పిల్లలకు చదువుల విషయంలో తలెత్తున్న ఇబ్బందులను ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గుర్తించి, సింగరేణిలో సిబిఎస్ఇ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సి అండ్ ఎండీ బలరాంతో చర్చించడం జరిగిందని ఈ మేరకు మొదటగా గోదావరిఖనిలో, తర్వాత బెల్లంపల్లి రీజియన్ శ్రీరాంపూర్ లో ఒక సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటుకు అంకరీకరించి నేడు 8వ. కాలనీలో సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవం చేసుకుంటుందని, కానీ సొమ్ము సింగరేణిది, పెత్తనం ప్రభుత్వానిది అన్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సింగరేణి కార్మికుల పిల్లల కోసం సింగరేణి సొమ్ముతో సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రారంభోత్సవ ఆహ్వానం లో మాత్రం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ల పేర్లను తాటికాయంత పెద్దగా వేసి సింగరేణి సి అండ్ ఎండీ, యూనియన్ నాయకుల పేర్లను చిన్నగా కింద వేయడాన్ని ఏఐటీయూసీ పక్షాన సీతారామయ్య తీవ్రంగా ఖండించారు. సింగరేణిలో అధికార పార్టీ ఆగడాలు మితిమీరి పోయాయని, పెద్ద అధికారులు తమ పదవిని కాపాడుకోవడానికి అధికార పార్టీకి తాబేదారులుగా మారారని ఆరోపించారు. జి.ఎం లు సిగ్గు లేకుండా ఫైల్స్ సంకలో పెట్టుకొని ఎమ్మెల్యే ల వద్దకు పరుగులు తీస్తున్నారని, ఇంతకుముందు సింగరేణి అధికారులతో పనిపడితే ఎమ్మెల్యే లే జిఎంల వద్దకు వచ్చి మాట్లాడేవారని చెప్పుకొచ్చారు. సింగరేణిలో ప్రతి పనికి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యే లు తల దూర్చుతూ, అన్నింటి లోనూ తామే అంటున్నారని, అలాంటప్పుడు యూనియన్ లు ఎందుకు, గుర్తింపు సంఘం ఎందుకని ఆయన ప్రశ్నించారు. సింగరేణి అధికారులు తమ పదవులను కాపాడుకోవడానికి, అధికార పార్టీకి సింగరేణిని తాకట్టు పెట్టడం మానుకోవాలనీ, ఇది ఇలాగే కొనసాగితే కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, ఆర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు రంగు శ్రీను, కారంపూడి వెంకన్న, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, ఆకునూరి శంకరయ్య, చెప్యాల మహేందర్ రావు, పడాల కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ తో పాటు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్కు అంతరాయ

రేపల్లె (జనం రిపోర్టర్) : 14.06.2025 రెండవ శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 గంటల వరకు 33కేవీ రేపల్లె మరియు 33కేవీ గంగడిపాలెం ఫీడర్ల నందు విద్యుత్ లైన్లు మరమ్మత్తులు కారణంగా రేపల్లె పట్టణం మొత్తం మరియు రేపల్లె రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడుతుంది.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా మనవి చేస్తున్నామని డిప్యూటీ ఈ ఈ డి ఓ ఎస్ డి శ్యామ్ సుధాకర్ బాబు

## జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే
## అఖిల భారత సమ్మె విజయవంతం చేయండి....
## ఐఎఫ్టియు, ఏఐఎఫ్ టియు పిలుపు....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 13. దేశ వ్యాప్తంగా జూలై 9న. జరగబోయే అఖిల భారత సమ్మె విజయవంతం కొరకై శుక్రవారం గోదావరిఖని ఏఐఎఫ్ టియు కార్యాలయంలో రెండు కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది.దీనికి ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సమావేశం లో ఏఐఎఫ్ టీయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. రత్నకుమార్, శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. రాములు, ప్రధాన కార్యదర్శి ఎం. రాయమల్లు, ఏఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఎం. పోచమల్లు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఆర్. రాజకుమార్, ముస్కె రామస్వామి,ఐఎఫ్ టియు పెద్దపల్లిజిల్లా అధ్యక్షుడు డి. లచ్చన్న లు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జూలై 9న. జరగబోయే సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై, జరుగుతున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె అని,ఈ సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని ఏరియాలలో ప్రెస్మీట్ గెట్ మీటింగు, విస్తృత ప్రచారం సమ్మె నోటీసులు. అన్ని డిపార్ట్మెంట్లు, విభాగాలో ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని అన్నారు.

## శ్రీ మగధారమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం




రేపల్లె (జనం రిపోర్టర్) : నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మొగదారమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా శుక్రవారం దేవాలయం వద్ద అమ్మవారిని మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భావం కలిగి ఉండాలన్నారు గ్రామదేవత మగధర్మతల్లి గ్రామాన్ని చల్లగా కాపాడుతుందని ఆయన తెలియజేశారు తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా జరగడం ఆనందంగా ఉందన్న తధనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్) :తాండూర్ నియోజకవర్గం లోని యలాల్ మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. శుక్రవారం ఆయన మాట్లాడుతూయాలాల్ మండల కేంద్రంలో యాలాల్ మండలానికి సంబంధించిన 408 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ



చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేసి, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం యాలాల్ మండల కేంద్రంలోని దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి




అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్) : బొలెరో వాహనం ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన అమరచింత మండలంలోని నాగల్ కదుమూరు గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై బి. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన హరిజన్ ఉత్తమ్మ (70) ఎస్సీ కాలనీలో నివసిస్తోంది. ఈ క్రమంలో ఆమె తన ఊత కర్రతో ఉదయం టీ తాగేందుకు కాలనీలోని రోడ్డుపైకి వచ్చింది. అప్పుడే వడ్ల లోడుతో వస్తున్న నెంబర్ ఏపీ 22 టి ఏ 1995 గల బొలెరో వాహనం వృద్ధురాలును ఢీ కొట్టింది. వెనక టైరు ఉత్తమ్మ పై వెళ్లడంతో ఆమె తల పలిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి గ్రామంలో ఉన్న సిసి టీవీ ఫుటేజ్ పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై చెప్పారు.

## అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్ దంపతులు : ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్.




గుంటూరు(జనం రిపోర్టర్) :13-06-2025, శుక్రవారంనెహ్రూ నగర్ 56వ డివిజన్ ఏడవ లైన్ లో గల అంగన్వాడి స్కూల్ కోడ్ నెంబర్-0705145 ఈస్ట్ - 1 సెక్టార్ నెహ్రూ నగర్ సెంటర్ లో ఈ సంవత్సరం కొత్తగా అంగన్వాడి స్కూల్లో భారీగా పిల్లలను జాయిన్ చేపించారు. జాయిన్ అయిన పిల్లలకు కార్పొరేటర్ దంపతులు ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయడం జరిగింది. అక్షరాభ్యాసం తరువాత పిల్లలను దీవించి కొన్ని బహుమతులు ఇచ్చి పిల్లలను దీవించడం జరిగినది.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ పిల్లలు తల్లులు మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు అందరికి పోషకాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాధమ్మ మరియు ఆయమ్మ సుజాత పాల్గొన్నారు.

## జడ్డంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

### పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగి, జూన్ 13 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం హెచ్ ఎం దైలకృపా వర ప్రసన్నకుమారి,పిఎంసి చైర్మన్ అడపా మల్లేశ్వరరావు అధ్యక్షతన జెడ్పీటీసీ వడుగుల జ్యోతి,పంచాయతీ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ గణజాల తాతారావు,గంగాధర్,పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల కమిటీ సభ్యులు,సిబ్బంది,తదితరులు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ



ఎటపాక (జనం రిపోర్టర్) :విఆర్ పురం మండలంలోని రాజుపేట పంచాయతీ పరిధిలో సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల రమేష్ , ముత్యాల సుందర రామయ్య అనే ఇద్దరి ఇల్లు ఈనెల 6 వ తేదీన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా కాలిపోయినాయి. స్థానికులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ కు విషయం తెలియజేసి ఆదుకోవాలని కోరినారు. ఆయన దానికి సానుకూలంగా స్పందిస్తూ శుక్రవారం నాడు స్వయంగా తన సిబ్బందితో వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించినారు. బాధిత రెండు



కుటుంబాల వారికి ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంటు రేకులను అందజేశారు. ఈ ఘటన జరిగిన రోజు రెండు ఇళ్లకు చెందిన వారు ఉపాధి హామీ పథకానికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు చెందిన నిత్యవసర సామాగ్రి తో పాటు విలువైన వస్తువులు కూడా బుగ్గిపాలైనాయని జరిగిన నష్టం ఎవరూ పూడ్చలేరని తన వంతు సాయంగా నిర్మాణానికి కావలసిన ఇంటి సామాగ్రిని ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, వైస్ ఎంపీపీ రాజుపేట వడ్డాణపు భాగ్యలక్ష్మి, బీరక ప్రకాష్ రావు, జనసేన మండలాధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, అంజన్ రావు, వీర మహిళ బావుల ప్రమీల, సాయి శ్రీరామ్, శేషు, వేణు, బీసీ సెల్ అధ్యక్షులు రఘుపతి, వడ్డాణపు సత్యనారాయణ, ముత్యాల కృష్ణ ,రేవు సింహాచలం, చింతూరు మండల మాజీ అధ్యక్షులు టిడిపి ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, సరఫరాజ్, సోలా నరసింహారావు, కుంజే నాగయ్య ముత్తయ్య, పాల్గొన్నారు.

## ఆరుగొలనుపేటలో ఘనంగా జరిగిన ఆంతోని వారి దేవాలయం ప్రతిష్ట వార్షికోత్సవం....






చాట్రాయి, (జనం రిపోర్టర్) :ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం ఆరుగొలనుపేటలో ఆర్ సి మ్ చర్చి నందు 23వ ఆంతోని వారి దేవాలయం ప్రతిష్ట వార్షికోత్సవం పండగను కొనియాడారు. ఈ సందర్భంగా రెవ.ఫాదర్ జయరాజు గారిచే పరిశుద్ధ దివ్య బలి పూజా జరిగినది .ఈ సందర్భంగా రెవ.ఫాదర్ జయరాజు మాట్లాడుతూ అంతోని వారు చేసిన భూతాల గురించి, సంఘస్తులు దేవాలయానికి క్రమం తప్పకుండా రావాలని దేవాలయంలోని శాంతి,సమాధానాలు దొరుకుతాయని మన హృదయమనే దేవాలయం పవిత్రముగా ఉంచుకోవాలని, అప్పుడే ప్రభువైన క్రీస్తు మన హృదయాలలో వాక్యదారిగా అన్నారు. అక్కడ పని చేస్తూ ఉపదేశం మాస్టారైన లాజర్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా బైబిల్ క్విజ్, కొన్ని ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ఉపదేశ మాస్టర్ లాజరు తో పాటు, పర్వతాపురం గ్రామానికి సంబంధించిన కల్లేపల్లి రాజేష్ విజేతలకు బహుమతులు మాస్టర్ తో పాటు తోడ్పడ్డారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో బైబిల్ క్విజ్ పెట్టడం జరుగుతుంది. ఫాదర్లు, ఉపదేశ మాస్టర్లు ,పాస్టర్లు ఏసుక్రీస్తు గురించి బోధిస్తుంటారు. ఏసుక్రీస్తు శాంతియుతంగా ప్రజల్లో జీవించి అద్భుత కార్యాలయం గురించి, అద్భుత కార్యాలయం గురించి దైవ సేవకులు బోధిస్తారు. దాని ద్వారా మనం ఏమి నేర్చుకుంటున్నామని అలా బైబిల్ క్విజ్ పెట్టడం వాళ్ళు ఎంతవరకు దేవుని మార్గం తెలుసుకుంటున్నారు ఇలా చేస్తున్నారని తెలిపారు.దేవాలయ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా యువకులు యువతీ యువకులు ఫ్లెక్సీలు కట్టి మరియమ్మ తల్లి స్వరూపం ఊరేగింపుగా చేస్తూ, రంగ రంగా వైభవంగా ఆ యొక్క దేవాలయ ప్రతిష్ట పండగను సంతోషంగా జరుపుకున్నారు. చాట్రాయి విచారణ గ్రామాల సంఘాల ఉపదేశ మాస్టర్లు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు యోగాంధ్ర కార్యక్రమాన్ని

### విజయవంతం చేయండి. ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు



రాజవొమ్మంగి, జూన్ 13 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని సచివాలయాల్లో శనివారం నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమం కొరకు శుక్రవారం మండల పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొనాలని కోరారు యోగాసనాల కార్యక్రమం ఉదయం 8గం.ల నుంచి 10గం.ల వరకు ఉంటుందని తెలిపారు

## రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నూతనంగా ఏర్పడిన నాలుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 13. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మంజూరైన పోలీస్ స్టేషన్లను రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ , బాను ప్రసాద్ రావు లు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ లు తదితరులతో కలిసి నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. నూతన పోలీస్




స్టేషన్ ల ఏర్పాటుకు మంత్రి , స్థానిక ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం, కృషి ఫలితగా ఒక రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనే నాలుగు పోలీస్ స్టేషన్లను మంజూరు కావడం జరిగిందని ఇది గొప్ప విషయం అన్నారు. నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బంది అనుభవం కలిగిన వారిని ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారికి క్రైమ్ పై, రిసెప్షన్ డ్యూటీస్ లపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. నూతన పోలీస్ స్టేషన్ ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సమస్యలు మరింత తొందరగా పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది. ప్రజలకు నమ్మకం భరోసా కలిగే విధంగా విధులు నిర్వహిస్తామని సీపీ తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పశు సంవర్ధక, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. బీసీ సామాజిక వర్గమైన తనకు మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెనకబడిన మక్తల్ నియోజకవర్గం గుర్తించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని శాలువా పూలమాలతో మంత్రి వాకిటి శ్రీహరి సన్మానించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆత్మకూర్, నర్వ కాంగ్రెస్ నేతలు మక్తల్ నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్, నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు గౌడ్ తదితరులు ఉన్నారు.

## 4 కోట్ల 20 లక్షల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 13. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే సమీకృత మార్కెట్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎలిగేడు మండలంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో అడ్మిషన్ల పెంపుకై కృషి చేయండి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి



ఆత్మకూర్ /వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని శుక్రవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో బోధన, బోధనేతర సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే కాలేజీలో ఈ సంవత్సర 30 శాతం అడ్మిషన్లు పెరగాలని ఆదేశించారు. జూనియర్ కాలేజీలో నీ స్నేహితులైన అధ్యాపక బృందం చేత బోధన ఉంటుందని విద్యార్థుల



తల్లిదండ్రులకు తెలిసేటట్లు కృషి చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థి అడ్మిషన్ పొందిన వెంటనే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అందుకోసం ప్రత్యేక బృందాలుగా లెక్చరర్లు విడిపోయి అడ్మిషన్ల కొరకు కృషి చేస్తూ కాలేజీలో ఒక బృందం విద్యార్థులను అడ్మిషన్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆయన కళాశాల పరిసరాలను పరిశీలించారు. కలశాల రూపాయిన చెత్తాచెదారం ఉండడాన్ని చూసి ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కళాశాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తా, చెదారన్ని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి అధ్యాపక బృందం టీ. జీ. విశ్వేశ్వర్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కంపెనీ ఆర్గనైజర్లపై చర్య తీసుకుని రైతులకు న్యాయం చేయాలి





రెడ్డిగూడెం,(జనం రిపోర్టర్) :రెడ్డిగూడెం మండలంలో రైతులను మోసం చేసిన కంపెనీలను బేర్, కారన్ టెక్ సీడ్ కంపినీల ఆర్గనైజర్లు ఇచ్చిన నకిలీ విత్తనాలు సాగుచేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయ్యాలని కోరుతూ, రెడ్డిగూడెం తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేసి తాసిల్దార్ జై సుశీల దేవికి, ఎస్సై మోహన్ రావుకు రాతపూర్వకంగా రిపోర్ట్ చేయడం జరిగిందని, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేర్ మొక్కజొన్న సీడ్ , మరియు "కారెంట్ టెక్ " కంపెనీ సీడ్ విత్తనాలంటూ నకిలీమొక్కజొన్న విత్తనాలను రైతులకు అంటగట్టిన విత్తన ఏజెన్సీకాళంగి శ్రీనివాసరావు, నక్క శ్రీనివాస్ రావు లపై చర్య తీసుకొని, నకిలీ మొక్కజొన్న విత్తనాలు పండించిన ఓబులాపురం నరుకుల్లపాడు రైతులకు న్యాయం చేయాలని కోరారు. కంపెనీ యాజమాన్యం ఆర్గనైజర్లు తమ కంపెనీ విత్తనం ఎకరానికి నాలుగు టన్నుల నుండి 5 టన్నుల వరకు వండుతుందని, ఈ కంపెనీ విత్తనం పంట చేతికి రాకపోతే ఎకరానికి 80 వేల నుండి 90 వేలు కాంపోజేషన్ చెల్లిస్తామని చెప్పి రైతులకు నాసిరికమైన ప్రయోగాత్మక మొక్కజొన్న సీడ్ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు ఇచ్చిన విత్తనం ఎకరానికి టన్ను కూడా పంట రాలేదని కారణమేమిటిని ఆర్గనైజర్ను రైతులు అడగగా పంట వస్తుంది ఇబ్బంది లేదని నమ్మ బలిగించారని అన్నారు. పంట దిగుబడి తగ్గింది నష్టపోతున్నా మని కొందరు రైతులు అడగ్గా పంట కంపెనీకి ముందు పంపండి మీకు 20 రోజుల్లో డబ్బులు వస్తాయని చెప్పి పంట మొత్తం తీసుకువెళ్లి 80 రోజులు గడిచినా పండించిన పంటకు మరియు కమిట్మెంట్ ఉన్న రైతులకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, దీనివలన రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన పేద రైతు మరియు కౌలు రైతులను కంపెనీ వెంటనే ఆదుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని రెడ్డిగూడెం తాసిల్దార్, జె సుశీల దేవికి, మరియు ఎస్సై మోహన్ రావుకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోళ్ళ జమలయ్య, పొరల వెంకటేశ్వర రావు, రామాల ఎలీషా, రామయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/(జనం రిపోర్టర్) :మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని పాత బస్టాండ్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమలేష్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు దాసు దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యేగా ఆయన నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అపర భగీరథుడుగా తాగునీరు సాగునీరు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపారని కొని ఆడారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి అభిమానులు దేవరాజు పెద్ద బాలరాజు మహమూద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ... బొమ్మనపల్లిలో రైతుల నుండి 182దరఖాస్తుల స్వీకరణ..

### తహాశీల్దార్ ముద్దసాని రమేష్ వెల్లడి.. దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఫోన్ ద్వారా భూభారతి చట్టం గురించి రైతులకు వివరించిన మంత్రి పొన్నం ప్రభాకర్..



చిగురుమామిడి( జనం రిపోర్టర్):భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని,భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోనట్లయితే మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చిగురుమామిడి తహాశీల్దార్ ముద్దసాని రమేష్ పేర్కొన్నారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును విజయవంతంగా నిర్వహించారు.ఈ భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉన్న రైతుల నుండి 182దరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు. గ్రామాలలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి అనూహ్యస్పందన వస్తుందని చెప్పారు.దరఖాస్తులు ఇచ్చిన రైతుల భూముల వద్దకు వెళ్లి పూర్తి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తామని తహసిల్దార్ వివరించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఫోన్ ద్వారా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూభారతి రెవెన్యూ చట్టం గురించి రైతులకు ఫోన్ లో వివరించారు.పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సు ద్వారా ఎన్నో ఏండ్లనుండి పెండింగ్ లో ఉన్న మా భూసమస్యలకు పరిష్కార వేదికను తమ గ్రామాల్లోని ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నడు మర్చిపోలేమని తెలిపారు.ఈ సదస్సులో ఆర్ ఐ అరుణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు మాచమల్ల రమణయ్య,కానుగంటి సత్యం రెడ్డి,బడుకోలు దేవేందర్ రెడ్డి, గుజ్జుల తిరుమల్ రెడ్డి,మాచమళ్ళ కిషోర్,మిట్టపెల్లి ఆదర్శ్,కొమిరే కుమార్,మాజీసర్పంచ్ చింతపూల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మేడా రఘునాథ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నందలూరు, (జనం రిపోర్టర్) :మండలంలోని అరవపల్లి గ్రామపంచాయతీ సమీపంలోని కూడలి వద్ద వైయస్సార్సీపి ఎంపీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మేడ జన్మదిన పురస్కరించుకొని మండల జెసిఎస్ కన్వీనర్ మరియు కో ఆప్షన్ సభ్యుడు కలిముల్లా ఖాన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులులతో కలిసి కూడలి వద్ద ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రానున్న రోజుల్లో అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ



కార్యక్రమంలోఎంపీటీసీలు భావన శ్రీధర్ గౌడ్, సుభాన్ భాష, స్వామి ఎలుమలై, సర్పంచులు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్బు, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, వైసీపీ సీనియర్ నాయకులు బుసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గంగిరెడ్డి, నరసింహారెడ్డి, విజయుడు, వార్డ్ నంబర్స్ రాజశేఖర్, శంకర, వైయస్సార్ సిపి నాయకులు, నాగభూషణ, ముమ్మిడిశెట్టి సుధాకర్,శర్మ , సురేష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, అఖిల్, మధు, అరుణ్, మహేష్, శ్రీవాణి, దేవి, అమ్ములు, లక్ష్మీదేవి, కార్యకర్తలు, అభిమానులు మేడా రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం... పీసీసీ కార్యవర్గంలో బడుగుబలహీన వర్గాలకు ప్రాధాన్యత...

### భూభారతి చట్టంతో రైతుల సమస్యలకు పరిష్కారం...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుగాల కిష్టారెడ్డి వెల్లడి..



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుగాల కిష్టారెడ్డి తెలిపారు.శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులు,బడుగు బలహీన వర్గాలు,మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం,పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు.ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా,అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులకు,బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు.అంతే కాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.పంట రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత సన్నబియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయటపెడుతున్నట్లు చెప్పారు. ధరణిని రద్దుచేసి భూభారతి 2025చట్టాన్ని అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



చిగురుమామిడి (జనం రిపోర్టర్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేగొండ గ్రామంలో, సిపిఐ సీనియర్ నాయకురాలు,రేకొండ మాజీ ఎంపీటీసీ చాడ శోభ గురువారం మృతి చెందడంతో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తో కలిసి రేకొండ గ్రామానికి వచ్చి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.శోభ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మానవ జీవితంలో జనన,మరణాలు సహజమైనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేవారు కొందరే ఉంటారు అలాంటి వారిలో చాడ శోభ ఒకరని,రేకొండ గ్రామ ఎంపీటీసీగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందారని, ఆమె భర్త ప్రభాకర్ రెడ్డి కూడా ఎంపీపీగా మండల అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేశారని ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజలకు,పార్టీకి సేవలందించి అందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్న శోభ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని, శోభ, ప్రభాకర్ రెడ్డిల ఆశయాలను కొనసాగించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. వారి కుటుంబంలో పెద్ద కుమారుడైన శ్రీధర్ రెడ్డి కూడా పార్టీలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా, సింగిల్ విండో డైరెక్టర్ గా పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయడం అభినందనీయమని,ఇలాంటి కుటుంబంలో శోభ మృతి అత్యంత బాధాకరమని,ఆమె మృతి పట్ల పార్టీ రాష్ట్ర సమితి వైపు నుండి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని సాంబశివరావు తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ పొనగంటి కేదారి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,గూడెం లక్ష్మీ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,బూడిద సదాశివ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తేరాల సత్యనారాయణ, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,నాయకులు మండల కొమురయ్య,నీల వెంకన్న, మొగిలి ఓదెలు,విలాసాగరం అంజయ్య,సమ్మయ్య తదితరులు ఉన్నారు

## నేటితో ముగిసిన వేట నిషేధం



రేపల్లె (జనం రిపోర్టర్) :ఈనెల 14తో వేట నిషేధ సమయం ముగిసింది 15వ తేదీ నుండి వేటకులి సిద్ధమవుతున్నట్లు : ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో 2025 సంవత్సరం ఏప్రిల్ 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు (61 రోజులపాటు) రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్ టి సంఖ్య 129 ప్రకారం సముద్ర జలాలలో వేట నిషేధం నిబంధన ప్రకారం మత్స్యకారులు 61 రోజులపాటు వేట నిషేధం అమలు చేశారని ఫైబర్ బోట్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేట నిషేధ సమయంలో బోట్లని హార్బర్ లోనే నిలుపుదల చేసి బోట్లు రిపేర్లు మరియు వలల రిపేర్లు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈనెల 15వ తేదీ నుండి బోట్లని సముద్రంలోకి వేటకు బయలుదేరుతాయని గ్రామ దేవత శ్రీ మొగదారమ్మ తల్లి ఆశీస్సులతో, ఆ తల్లి చల్లని దీవెనలతో సీజన్ మొదట్లో సముద్రంలో వేటకు అడుగుపెడుతున్న మత్స్యకారులందరికి భగవంతుని ఆశీస్సులు ప్రసాదించి మంచి సంపద దొరకాలని అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన కోరారు.

## విమాన ప్రమాద స్థలికి చేరుకున్న ప్రధాని మోడీ!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్) :గుజరాత్ లోని అహ్మదాబాద్, విమానాశ్రయం నుండి టేకప్ అయిన కొద్దిసేపటికే లండన్ వెళ్లవలసిన ఎయిర్ ఇండియా విమానం గురు వారం మధ్యాహ్నం ఏఐ -171 కుప్పకూలింది, ఈ ఘటనలో దాదాపు 265 మంది మరణించారు. అందులో ఒకే ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు ఈ ప్రమాదం దశాబ్దంలో ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన విమాన ప్రమాదంగా అధికారులు వర్ణిస్తున్నారు.ఎయిరిండియా విమానం కూలిన ఘటన యావత్ భారత దేశాన్ని శోకసంద్రంలోకి నెట్టింది. ఈ దుర్ఘటనలో మొత్తం 229 మంది ప్రయాణికులతో పాటు 12 మంది సిబ్బంది దుర్మరణం పాలయ్యారు. ఫ్లైట్ బీజే మెడికల్ కాలేజ్ బిల్డింగ్‌పై పడటంతో మరో 24 మంది మెడికోలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ,ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు కాసేపటి క్రితం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఆయన ప్రమాదం జరిగిన మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతానికి వెళ్లారు. ప్రధాని తో పాటు ఆయన వెంట కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నార

# మహిళా అదృశ్యం



జనం రిపోర్టర్, సిటీ ఇంచార్జ్, అనిల్ కుమార్( జూన్ 13):-వివహిత మహిళా అదృశ్యంమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది అని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సూర్యవంశి కాలనీ, పెద్ద అంబర్పేట కి చెందిన సంపంగి తిరుపతమ్మ భర్త తిరుపతయ్య, వయసు 55 సంవత్సరాలు నిన్న అనగా తేదీ 12.06.2025 నాడు రాత్రి 10:00 గంటలకు నా (కూతురు రాములమ్మ ) మనుమరాలు శిరీష నీ సూర్యవంశం కాలనీ చివర్లో ఉండే వాళ్ళ ఇంటి దగ్గరికి తీసుకెళ్లి వదిలేసి అక్కడి నుండి తిరిగి ఇంటికి రాలేదు అని మేము తిరుపతమ్మ గురించి చుట్టుపక్కల వెతికినా కూడా ఎటువంటి ఆచూకీ లభించలేదు, వారి బంధువుల దగ్గర వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు అని తన భార్య తిరుపతమ్మ నీ వెతికి పెట్టవలసిందిగా తిరుపతమ్మ భర్త తిరుపతయ్య ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది. వారికీ ఐదుగురు సంతానం. ఇద్దరు బిడ్డలు. ముగ్గురు కొడుకులు తెలిపారు.

## మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి



కుత్బుల్లాపూర్, జూన్ 13(జనం రిపోర్టర్) : : పేద వర్గాల పెన్నిధి అయిన కాకా బాటలో నడుస్తున్న వివేక్?కు మంత్రి పదవి రావడంపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తాళ్లపల్లి రవి తెలిపారు. శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సమాజ సేవకుడు, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ జనరల్ డాక్టర్ బోల్లమల్ల నర్సింగ్ రావులు ఇటీవల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మాల ముద్దు బిడ్డ గడ్డం వివేక్ ను కలిశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట స్వామిని గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో చోటు సంపాదించిన మాల జాతి ముద్దు బిడ్డ, తెలంగాణ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటు కోసం పదవి త్యాగం చేసిన త్యాగశీలీ అని కొనియాడారు. తండ్రి (కాకా) వెంకట స్వామి అడుగు జాడల్లో ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందు ఉండే వివేక్ వెంకట స్వామి సేవలను గుర్తించి మంత్రిగా పదవీ బాధ్యతలు అప్పగించిన రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం, ఎం.కాంతయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ళ ధనమ్మ, సామాజికవేత్త డా.రాజు వడాల భాస్కర్, రాష్ట్ర నాయకులు మాడుగుల శ్రీనివాస్, బొప్ప నగేష్, తాళ్లపల్లి విజయ్, నరేష్, సిహెచ్ దివ్య, గౌరీ, చైతన్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ..... విద్యా సంవత్సరం యాక్షన్ ప్లాన్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 13. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా సంవత్సరం యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.2025-26 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు, ఉన్నతి వంటి వివిధ కార్యక్రమాల అమలు, పిల్లల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాలల తనిఖీ షెడ్యూల్, తదితర వివిధ అంశాలను జిల్లా విద్యాశాఖ వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రాథమికంగా పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యాలు ఉండేలా శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 2025-26 ఆర్థిక సంవత్సరములో విస్తృతంగా రుణాలు ఇవ్వాలి కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం



జనం రిపోర్టర్ బాపట్ల జిల్లా:- ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు 2025-26 ఆర్థిక సంవత్సరములో విస్తృతంగా రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో రైతులకు ఒక లక్ష సీసీఆర్సి కార్డు లు జారీ చేయగా, అందులో కేవలం 23 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. ఈ సంవత్సరం లక్ష సీసీఆర్ సి కార్డుల మంజూరుకు లక్ష్యాలను నిర్దేశించారని, అందులో ఇప్పటివరకు 3,800 కార్డులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పాత సిసి ఆర్సి కార్డులను రెన్యువల్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు, సిసిఆర్సి కార్డు దారులకు 25-26 ఆర్థిక సంవత్సరంలో 200 కోట్లు రుణాలు ఇవ్వాలని, బ్యాంకు బ్రాంచీల ప్రకారం లక్ష్యాలను నిర్దేశించాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. పి యం సూర్యఘర్ పథకం అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపిస్తున్నారని, ఆ ప్రకారంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పథకంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులను చేర్చడమైనదని ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు భారత ప్రభుత్వం 78 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఎస్ ఎస్ జి సభ్యుల గృహానికి 3 యూనిట్లు స్థాపనకు నిర్దేశించడమైనదని, అందుకుగాను ప్రతి సభ్యునికి 78 వేలు సబ్సిడీ కింద వస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారుడు వెండర్ను నిర్దేశించిన తర్వాత బ్యాంకులకు దరఖాస్తులు వస్తాయని, వాటికి వెంటనే లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. బ్యాంకులలో డిపాజిట్ మొత్తాలను జమ చేయుటకు డిఆర్డిఏ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడమైనదని, రుణాలను తిరిగి చెల్లించుటలో డిఆర్డిఏ శాఖ బ్యాంకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రుణాల కొరకు బ్యాంకులకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలను ఆయన ఆరా తీశారు.జిల్లాలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ఒకటే ఉన్నదని, అది ప్రైవేట్ బ్యాంకు కాదని ప్రభుత్వరంగ బ్యాంక్ అని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. జిల్లాకు 36 కిసాన్ డ్రోన్ యూనిట్ల ను లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు.ఒక్కొక్క యూనిట్ కు సుమారు 12 లక్షల ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు.అందులో 50 శాతం లబ్ధిదారుడు బ్యాంకు కు డిపాజిట్ చేయాలని, 40 శాతం బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను వారికి 80 శాతం సబ్సిడీ వస్తుందని ఆయన తెలిపారు. 36 యూనిట్ల గాను 33 యూనిట్లకు బ్యాంకులో అకౌంట్లు ఏర్పాటు చేశారని, అందులో 15 అకౌంట్లకు లబ్ధిదారులు చెల్లించాల్సిన మొత్తం డిపాజిట్ చెల్లించారని, మిగిలిన 18 యూనిట్లకు సంబంధించి ఇన్ ప్రిన్సిపల్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. తద్వారా లబ్ధిదారుడు డిపాజిట్ మొత్తం డిపాజిట్ చేయడానికి ఆసక్తి చూపుతారని ఆయన అన్నారు. డ్రోన్ యొక్క ఉపయోగాలు, పనితీరు పై వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఒక లక్ష 60 వేల మంది రైతులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద కౌలు రైతులను పంట బీమా చేయించాలని, బీమా వలన కలిగే ప్రయోజనాలను వివరించి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద, బడుగు ప్రజలను అభివృద్ధిలోకి తీసుకుని వచ్చే విధంగా పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో అట్టడుగును ఉన్న 10 శాతం అత్యంత నిరుపేదలను ఆర్టిజిఎస్ ద్వారా తెలుసుకొని, వారిని బంగారు కుటుంబాలుగా పిలుస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 62 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని ఆయన అన్నారు. 5 వేల మంది మార్గదర్శకులకు ఈ బంగారు కుటుంబాల వివరాలను అందజేసి వారి అభివృద్ధికి దోహదం పడుతున్నామని ఆయన తెలిపారు.ఇందులో జిల్లా అధికారులను మార్గదర్శకులుగా చేర్చడమైనదని, బ్యాంకు అధికారులు కూడా ఇందులో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు.పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు,గేదెల బీమా కొరకు,పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలను కలిపి 7.51 లక్షల మందికి రుణాలు ఇచ్చి ఆయా ఉత్పత్తులు పెంచుకోవడానికి రూ. 15 వేల 820 కోట్లు రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 13 వేల 444 కోట్ల వార్షిక లక్ష్యానికి 16 వేల 603 కోట్ల రుణం మంజూరు చేసినట్లు బ్యాంకర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్ బాబు, యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ,వివిధ బ్రాంచీల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి (జనం రిపోర్టర్) :ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుని శాంతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ



సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ఉపాధ్యాయులు పద్మ, యాదగిరి, ఏఏపిసి మంగ, సంతోష, విజయలక్ష్మి, అంగన్వాడీలు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీ యుపిఎస్ రుద్రసముద్రం లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము ఎం పి యు పి ఎస్ రుద్ర సముద్రము పాఠశాలలో గౌరవనీయులైన మండల విద్యాధికారి ఎంఈఓ అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులతో చేపించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హేమలత మరియు ఉపాధ్యాయులు ఆంజనేయులు రాంకిరణ్ వరుణ్ కుమార్ దివ్య జ్యోతి మంజులత ప్రమీల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సర్పంచ్ అంగన్వాడీ టీచర్స్ ప్రముఖులు అందరూ యువకులు సంఘ నాయకులు పాల్గొనడం జరిగినది

## పొగాకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి డిప్యూటీ తాసిహల్దార్ కు రైతు సంఘాల నాయకుల వినతి

నల్ల బర్లి పొగాకును కొనమని ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి అనేక ఉద్యమాలు, ధర్నాలు నిర్వహించగ మొదట కంపెనీల చేత కొనిపిస్తామని చెప్పి చివరకు ప్రభుత్వమే మార్కె ఫెడ్ ద్వారా మంచి పొగాకును12 వేలకు, రెండో రకం పొగాకును 6 వే లకు కొంటామని చెప్పి మూడు నెలలు అయిన ఇంత వరకు కొనుగోలు ప్రారంభించ లేదని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు శుక్రవారం అన్నారు. స్థానిక మండల కార్యలయం వద్ద రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖమంత్రి, ముఖ్యమంత్రి, అధికారులు సైతం కొనుగోలు ప్రారంభించే లాగా చర్యలు తీసుకుంటా మని ఎప్పటి కప్పుడు చెబుతూ కాలయా పన చేస్తున్నారే గాని ఎక్కడ సక్రమంగా ఒక క్వింటా పొగాకు కొన్నది లేదన్నారు. ఇది పొ గాకు రైతులను మోసం చేయటమే నన్నా రు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని దానికి అనుగు ణంగానే వర్షం పడుతుందని పొగాకు రైతులు పొగాకు కాపాడలేక వదిలేసి స్థితికి వచ్చేటట్లు ప్రభుత్వం చేసిం దని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు కొనకపోతే ప్రభుత్వ కొంటుందనిచెప్పి మూడు నెలలు కావస్తుందన్నారు. గత రెండు వారాలు క్రితం మార్క్ఫెడ్ ద్వారా ప్రధాన సెంటర్లలో ఉన్న మార్కెట్ యార్డులలో పొగాకు కొనుగోలు ప్రారం భిస్తామని చెప్పి గత నాలుగు ఐదు రోజుల క్రితం మంచి రోజని నామ మాత్రంగా కొనుగోలు చేసి చేతులు దులుపు కున్నరన్నారు. నాయకులు అధికారులు స్పందించి న్యాయమైన ధరకు

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : ఆర్డిఓ కేశవ నాయుడు

)నగరంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సదరు చట్టం పై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిఖాయి ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడేటువంటి డాక్టర్లను, చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రి వారిని శిక్షించాలని ఆదేశించారు ఇదే సమయంలో నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్స్ కు సంబంధించిన మందులు అమ్మే మందులు షాపులను గుర్తించి వాటి పై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ కు సూచించారు. అలాగే తనిఖీలు నిర్వహించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సరోజన ఆసుపత్రి డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ..అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసు పత్రులకు చివరి నిమిషము నకు వచ్చి గర్భస్రావం అవుతున్నారని ఆర్డిఓ కి వివరించారు. ఎవరైతే గర్భస్రావం మాత్రలు మందుల షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్,డాక్టర్ శంకర్ నాయక్ పీడియాట్రీటీ, డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్, డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్ ,కే శాంతి లాల్ సిఐ, ఎస్జీవో రెడ్స్ అనిత, డి ఐ వీఆర్వో ప్రభావతి, ఐసిడిఎస్ సంధ్యారాణి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి, సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ఈఓ పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

సాక్షి కార్యాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి.

రాష్ట్రంలో ఏడాదిగా కొనసాగుతున్న నియంత పాలన

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## పథకం ప్రకారమే.. ప్రభుత్వ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం : ప్రత్తిపాటి

- వైసీపీ పేటీఎమ్ బృందం పద్ధతి మార్చుకోవాలి - ఏడాదిలో ప్రజాప్రభుత్వం అందించిన సుపరిపాలన జీర్ణించుకోలేకే బరితెగిస్తున్నారు- ప్రసార, సామాజిక మాధ్యమాల్లో కావాలని విషప్రచారం చేసేవారు.. వారిని నడిపించేవారు జైళ్లకు వెళ్లడం ఖాయం : మాజీమంత్రి ప్రత్తిపాటి

" కూటమి ప్రభుత్వంపై.. పథకాల అమలుపై పనిగట్టుకొని మరీ దుష్ప్రచారం చేయడం వైసీపీనేతలకు, ఆ పార్టీ పేటీఎమ్ బృందానికి ఒక వ్యసనంలా మారింది. పద్ధతి మార్చుకోకుండా, వికృతానందం పొందుతూ వారు చేసే విషప్రచారానికి వారు తగిన మూల్యం చెల్లించుకుంటారు. సుపరిపాలన ఏడాది పూర్తైన శు భసందర్భాన్ని పురస్కరిచుకొని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుచేస్తుంటే ఓర్వలేని వైసీపీ పెయిడ్ ప్రచారకర్తలు డబ్బులు బ్యాంకుల్లో పడటం లేదని, కోతలు పెట్టారని, అర్హులకు అన్యాయం జరిగిందని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆర్థిక సమస్యల వల్ల పథకం అమల్లో జరిగే కొద్దిపాటి జాప్యాన్ని కూడా వక్రీకరించి ప్రచారం చేయడం మంచి విధానం కాదు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తల్లికి వందనం అమలుపై అధికారయంత్రాంగం సమీక్షిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిధులు అందేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యాకిట్ల పంపిణీతో పాటు, తల్లికి వందనం అమలుపై ప్రత్యేకశ్రద్ధ పెట్టారు. పథకాన్ని ప్రకటించిన నిమిషం నుంచీ సంపూర్ణంగా అమలయ్యే వరకు సంబంధిత శాఖల యంత్రాంగంతో ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం.. వ్యవస్థల మధ్య సమన్వయం వంటి వాటిపై కనీస అవగాహన కూడా లేకుండా, వెకిలి ఆనందం కోసం చేసే వెర్రి ప్రచారాన్ని తక్షణమే కట్టిపెట్టండి. వాస్తవాలు గ్రహించకుండా పనిగట్టుకొని ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ప్రభుత్వం ఉపేక్షించదుజగన్ చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడినపెడుతూనే, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏడాదిలోనే ఎన్నో పథకాలు అమలు చేశారు. సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, నాలాపన్ను..చెత్తపన్ను రద్దు, అన్నాక్యాంటీన్ల పునరుద్ధరణ, మత్స్యకారులకు, చేనేతలకు ఆర్థిక సహాయం, మెగా డీఎస్సీ అమలు, ఠంచన్ గా ఒకటోతేదీనే జీతాల చెల్లింపు, ఎస్సీ వర్గీకరణ అమలు, ఇంటింటికీ సురక్షిత తాగునీరు, అర్చకులు, నాయీబ్రాహ్మణుల జీతాలు పెంపు, 21 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానం, చేనేత మగ్గాలకు, ఎస్సీ..ఎస్టీలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్,

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com